ఉ॥ పేరును బెంపునున్ వెలయఁ బెట్టిమఁటో నభిమన్యుఁడున్ మహా
శూరులు ద్రౌపదేయులును సోమునివంశము వృద్ధి సేయఁగా
నేరనియప్పు డీనిసుపు నేర్పునటంచుఁ దలంచుటెట్లు? సం
సారమునందుఁ గోర్కెకొనసాఁగినవారలు లేరు తమ్ముఁడా!

పరిశీలించి చూచినచో నిప్పటిమనసంసారమునకన్న నేఁడియేనియు సుఖకరమే.

ఉ॥ పిల్లనిమోముఁ జూచి పొరి బెగ్గిలి యుత్తర యేడ్చు. నా పెసాం
పెల్ల నశించెఁగా యనుచు నేడ్చు సుభద్ర గృహాంబిఁకెట్లు నో
భిల్లెడి? గేస్తు లిట్లనుభవింపఁగలారె? సుఖమ్ము, లంతయున్
బెల్లినమీఁద రాజ్యమును జేయుటకన్నను దోస ముండునే?

కృష్ణు॥ (దృష్టినిగుడ్చి) ధర్మనందనా! అరుగో, విదురధృతరాష్ట్రులిటువచ్చుచున్నారు. మనము వారి కెదురేగనవలయును. (పరిక్రమింతురు)

(విదుర ధృతరాష్ట్రులు ప్రవేశింతురు)

విదు॥ అన్నయ్యా అదే పాలికలను. దగ్గఱకు వచ్చినారము. ధైర్యమవలంబించి బంధుగులం గనుఁగొందువుగాక.

ధృత॥ తమ్ముఁడా! యింతకన్న ధైర్య మేముండును?

తే॥గీ॥ అందఱుఁగుమారులును బోయినట్టివార్త, వినియు నీగతినుండెజీవనముతోడ
నృతుఁడమో! లేక రాయినో! వీఁడు, మనుజ, జన్మమేయైననిది యెట్లుసంభవించు

ధర్మ॥ (దగ్గఱకేరిగి) తండ్రీ!

ఉ॥ జూదరి జ్ఞాతిఘాతుకుఁడు క్షుద్రుఁడు శీతక గాన్యవాయవి
చ్ఛేది యజాతశత్రుఁడను చెల్లని పేరు వహించువాఁడు నీ
మోదము కెల్ల నాటిపినమూర్ఖుఁడు కష్టుఁడు వీఁడె నేఁడు నీ
పాదయుగమ్ము నొక్కెడిఁ గృపన్ గని తప్పుల నెల్ల సైఁపవే.

ధృత॥ (కౌఁగిలించుకొని) నాయనా! ఇఁదు నీతప్పే మున్నది?

శా॥ ఏమాత్రేనియుఁ జాలు నంచు వారి నీ వంపింపఁగా లేదె? నీ
వేది? నేరము, దానిపై సుతులచే నిప్పింపఁగా లేని నా
దే దౌర్భాగ్యముగాక, నిన్ను సుఖిఁగా దీవించితిన్ దండ్రి! నీ
వే దిక్కని నిన్నుఁ గూడఁ జెఱుప న్నెంతు నో పుత్రకా!

భీమ॥ (నమస్కరింపఁబోఁగాఁ గృష్ణుఁడు వారించును.)

కాణ్వ॥ అశ్వము వెంట పార్థుఁడరిగిన యనంతరమునఁ గౌంతేయాగ్రజుండు నన్నుం
జూచి.

తే॥గీ॥ అన్నియును జెప్పిరే నరుననిపినాఁడ, గానిమది సందియంబది కానదకట
ఎక్కడేమగునో! యెవ్వరెదురుకొందు, రో! యెవరిఁ ద్రుంచునో దయయడిగి యితఁడు

ధౌమ్య॥ సర్వమును శుభమే యగుఁగాక, రాజా! నీకీ సంశయ మెందుకు.

క॥ పడముడిననిపినచోఁదుం, దుమకేదియు నేసియుచటఁ దోడరినఁదోడరుఁ
గదుకొంతుఁడు కవ్వడి యీ, తఁడు మఱచునె? నీదు నాజ్ఞ తప్పఁడు సుమీ.

కాణ్వ॥ నేనును ఇక్లేపలికితిని తరువాత నాన్నపాలుఁడు.

తే॥ గీ॥ ధర్మసంవేది విజ్ఞానితండ్రి వెనుక, తండ్రియంతటివాఁడు పెత్తండ్రియమ్మ
హాత్ముకడ కేగి యాతని యాజ్ఞ వడసి, యశ్వమేధమ్ము నడుఁగ దగుట మేలు.
అనినన్ను వీడ్కొని పితృదర్శనమునకుఁ జనియెను.

ధౌమ్య॥ ఇది ముఖ్యముగా నిట్లు జరుగఁదగినదే. నాతోడ కేమియుఁ జెప్పమనలేదా?

కాణ్వ॥ "ఋషుల నంతటిని సత్వరమునఁ బిలిచి రావలయు" నని తమతో మనవి చేయు
మనియెను.

ధౌమ్య॥ సరే. అర్జునుండశ్వము వెంటఁ బుడమి నెల్లఁ గ్రుమ్మరి రాజపుత్రులందఱో
డ్కొని వచ్చునంతకు మన మీపని గావేర్పుకొనలేకపోదుమా యేమి?
(యోజించి) ఎందుకేనియు మందుఁదనకున్న పని నెఱవేర్చుకొనుట కడుమంచిది.
కావున మనము ఋష్యానయనార్థ మరుగుదము రమ్ము. (నిష్క్రమింతురు)
(అంత ధనుర్ధరులైరువురు రాజపుత్రులు సూర్యవర్మ కేతువర్మలు ప్రవేశింతురు)

సూర్య॥ ఉ॥ మూఁకలతోడఁ బోరి కడు ముక్కరకృత్యము సేయుచుంటి నా
రాకయెఱింగియుఁ మరలి రావది యేమి? మఖాశ్వమేచము
మ్మా! కదియంగఁ బట్టితిని మేటిమగండవ యేని నాపయిం
దాఁకి రణంబొనర్పుము పినాకి నెదుర్చుటఁ నేఁడు చూచెదన్

అర్జు॥ (తనలో) ఓహో! యీ బాలురఁ జూచిన నామనంబు కరుణామయంబగుచు
న్నయది (ప్రకాశము) క్షత్రకులాంకురములారా! నామాటవిని మీరీయశ్వము
జోలికి రాకుఁడు.

గీ॥ అశ్వమేధదీక్షితుఁడయి యన్నమిమ్ముఁ. బిలువనంపింపవచ్చితిఁ బిలుపుగొనుఁడు
బందుగులమైన మనకేల? బవరమిచటఁ, గదలి మీరెల్ల వత్తురు గాక యటకు.

భేదముండదు. అందులోఁ బాండువంశసంజాతులకు బొత్తిగా గాంధర్వ్య మని
వార్యము.

ధర్మ॥ ఈమె యెవరో? గాని మంచినీతియే బోధించుచున్నదే. ఆహా! నాకీన
వంశమున కట్టిదుష్కీర్తివచ్చినది. సరి! చిగురుమాట నీవు వింటివి కదా?

ద్రౌప॥ నాటకము కదా, దీనిని మన మంత లెక్కగాఁ జూచుకో రాదు.

ధర్మ॥ ఎందుకుఁ జూచుకోఁ గూడదు? ఇం దసత్య మేమున్నది? నేను బంధుఘాతు
కుఁడను గానా యేమి?

ద్రౌప॥ ఆగుదురు. కారు, దాని కేమి? ఆటుచూడుఁడు

బభ్రు॥ (తనలో) ఎవ రీమె? ఇంతకును నాలో నే ననుకొన్న సంగతు లెల్లఁ గుఱు
తించినది. (ప్రకాశము) తల్లీ! ముందునీ వెవ్వరవో? నాకాన తీయవలయు

తే॥ గీ॥ కార్తికేయునిజననివో? కాకయన్న, ధాంబవో? జయంతుతల్లివో? ముల్లసప్త
ఋషులమాతవో? త్రిజగమ్ములెల్లఁగనిన యాదిశక్తివో? వచియింపుమమ్మ నాకు

భీమ॥ అడుగఁ దగినసంగతి నడిగినాఁడు.

నకు॥ ఇంతకు నీమె "యితనితల్లి మాత్రము గా" దని తేలినది.

సహ॥ అంతయు నిప్పుడు విస్పష్టమగును.

ఉలూ॥ తండ్రీ! నీకు నేను బెద్ద తల్లినగుదును, మీయమ్మకన్న యున్న మీతండ్రి
నన్ను గాంధర్వవివాహమున వరియించె, నా పే రులూచి, పాతాళము నివా
సము, నాగకన్యకను, నీ వియ్యెడఁ దల్లివెనుక తల్లి నగునామాట విశ్వసింపు
ము. తండ్రిమనోరథం బీడేర్పుము.

సహ॥ ఇక్కడిదిఁ దేలినది కదా?

నకు॥ వదినగారా! నమస్కారము.

భీమ॥ ఇది నాటకము.

ద్రౌప॥ (తప్పుచు) నాథా? మీతమ్మునికిఁ దీర్ఘయాత్ర బహుసిద్ధితో జరిగినదిమఁడీ?

ధర్మ॥ (ఆనాకర్ణితముగా) ఈమెయాకారము చూచినఁ బరమపతివ్రతవలెఁ దోఁచ
కట్టుచున్నది. ఇంతకు మున్న వినికియు నిందుకు భిన్నముగా లేదు. అట్టి
యీమెయే లోకో? యిప్పట్లనిట్టిచరుపదేశంబొనరించి కుమారుని మనముఁ ద్రి
ప్పుచున్నది.

ధర్మ॥ చ॥ అరిగెఁ దురంగమున్ విజయుఁ డంతయు కాల మయ్యె నం
గరములఁ దారసించెనో? సుఖమ్ముగ దేశము చూచుచుండెనో?
యెఱుఁగఁగ రాదు, వార్తయును నిప్పటి కెయ్యెడ కంపఁ డయ్యెఁ ద
త్తఱపడు మానసంబకట! తమ్ముని జూడక యెట్టు లోర్చెదన్.

భీము॥ అన్నా! సకలభూచక్రమును గ్రమ్మరి కాని రావలను పడదు కదా! అదికాక మధ్యమధ్య యుద్ధములు తటస్థించుచున్న ట్లిప్పటి నాటకములవలననే మనకు విస్పష్ట మగుచున్నది.

ద్రౌప॥ నాటకముమాట కేమిగాని తగినసహాయు లెవ్వరును లేకుంటచే నామనసు కొందల మందుచున్న యది.

ధర్మ॥ అట్లనకుము? ఇదియును సత్యమే ప్రాయికముగ "తిరిగాలజ్ఞుఁ" డనికదా యుక్కివినిఁ జేర్కొనిరి,

నకు॥ దేవీ! అసహాయశూరునకు సహాయ మేందులకు?

క॥ ఖాండవ మేర్చెడుతఱిఁ, మండలిమరలించునప్పుడు మతియెవ్వరు తో
డుండిరికోరంగాతం, డొండెద్దియు గాండివమ్మె యొక్కఁడు దక్కన్

సహ॥ దేవీ! పాంచాలి!

తే॥గీ॥ శూలికన్న నణిగములశూరులాతులు, లేరుగద! యమ్మహాత్ముతోఁ బోరునపుడు
అన్నకుసహాయుఁడితరుల నెన్న నేల, యతనిలావు నెఱింగియు వెతలుదగున.

భీము॥ తమ్ముఁడా! చక్కఁగ నొడివితివి.

క॥ అన్నయుతులు లాచరించిన, వెన్నెనియుఁగలవుదురము. లిదియొక లెక్కా?
మున్నటి బవరంబంతయు, నన్ను పయిన్ వెళ్లె నట కధ్యంతరమే,

ధర్మ॥ అది యట్టిదియ, ఐనను నెవరికిఁ దగినట్లు వారు పాటు పడుటం బట్టి యే జయింపఁ గలిగితిమి, ఇందులో నొకరికొకరు దీసిపోవువా రెవరును గారు.

చ॥ అలఁతులె? ద్రౌపదేయులు. మహాబలశాలి ఘటోత్కచుండు దాఁ
గొలఁదరయు? శౌర్యయుల్లున కొండంటల సాటియె? సాత్యకిన్ దగన్
బలికిన నోట నింకొకనిఁ బల్కఁదరంబె? కపల్ నిరమ్యలే?
బలమున నీకు సాటి యగుపార్థివు నొక్కని జేసెఁగంటిమే.

ద్రౌప॥ నాఁడు సౌగంధికకుసుమానయనమ్మున కెయ్యెవఘు నంపినయది మొదలు నా కొంటిగా నిందెవ రెయ్యెడ కరిగినను మన సొప్పదు

ధర్మ॥ అవును. అప్పటియలజడి కతఁడుకనుకనే కాని మఱియొక్కని కాఘ్రిక్కడి
రక్కసుల బారిఁ జిక్కకుంట పాలికి, ఐనను గార్యావసరయుం బట్టి
యొంటరిగా నితని నంప వలసి వచ్చినది

నకు॥ "అవసరము లే" దని యూరకొనిరి గాని భావనంపిరో వెళ్ళనే వెళ్లును

సహ॥ అవును అట్లొనర్ప వలసినది. వారిరువురకును సఖ్య మనామాన్యము.

ధర్మ॥ నిజమే కాని, కొంచెము సంశయించితిని.

క॥ మనకు సంధియొనర్పఁగఁ, జనుదెంచిన నాఁటఁగో రాత్రింతి యనుటయొ
క్కని మేనమామను నెఱుఁగఁడి తని నీఁక మోమోట పెట్ట ధర్మం బగునే.

దౌౌప॥ ద్వారకనుండి యెవరేని శ్రీకృష్ణునియనుచరులు వచ్చి రేమో! అసమీపమున
నున్నయెడ జాడఁ దెలియ నయ్యెడిని. (అంతఁ గృష్ణుఁ డొక వార్తావహునితోఁ
బ్రవేశించును.)

కృష్ణు॥ (తనలో) పాండవాగ్రజుండు తమ్మునిజాడఁ దెలియమిని జింతిల్లుచుండం
బోలు. పార్థుని యుదంతమును జేకొని వచ్చిన యీపశుపాలునిచే నతని మ
నోవ్యాకులతను బోఁగొట్టెదను. (సమీపించును.)

దౌౌప॥ అన్నా! యిప్పుడే నీమాట చెప్పుకొను చున్నారము. మాటలోనే నీవువ
చ్చితివి.

ధర్మ॥ (పశుపాలు నుద్దేశించి) ఇతఁడు ద్వారకనుండి వచ్చెనా యేమి?

కృష్ణు॥ అవును నీతమ్ముఁ డితనిచేఁ దనకుశలవార్త నంపించినాఁడు.

భీమ॥ (ఆదరముతో) అతఁ డప్పుడే ద్వారకకు వచ్చి యట నుండి వెడలెనా
యేమి? అట్లయినఁగొలఁది దినమ్ములలో యిటకు రావచ్చును.

ధర్మ॥ ఓయీ! మాతమ్ముఁడు కుశలముగ నున్నాఁడు కద? నీపే రెవరు?

పశు॥ క్షేమముగనే యున్నారు. నాపేరు పశుపాలుఁడు

దౌౌప॥ (తనలో) అమ్మయ్యా! యిక్కడికి బ్రతికితిమి.

నకు॥ పశుపాలా! ఏమేమి సంగతులు చెప్పిపంపెను?

సహ॥ త్రోవలో నెక్కడెక్కడ యుద్ధములు జరిగినవో?

భీమ॥ "జరాసంధపౌత్రుఁడు మేఘసంధి తప్పక యశ్వము నడ్డగించు" ననియూహిం
చెదను.

కృష్ణు॥(నవ్వుచు)మీరందఱును అన్నిప్రశ్నలును వేసిన జెప్పకని యతఁడుత్తరము చెప్పును.

